# బుట్టల వ్యాపారం

## 1

యేం చేస్తూవుంటారు? అనడిగాడు సచారి షాపు వెంకయ్యగారు.

మా మామయ్యంది వెంకయ్యగారూ! బుట్టలవ్యాపారం చేస్తూవుంటాడు అన్నది బుల్లెమ్మ.

యేంబుట్టలు బుల్లెమ్మా! ప్లాస్టిక్ బుట్టలా? యిప్పుడు చాలా రకాలు చిన్నా పెద్దా రంగులలీవస్తున్నాయి వెదురుబుట్టలా? అవీ రంగువేసి అముతున్నారు చాలారకాలు బుల్లెమ్మా! తాటాకు బుట్టలా? యీతాకు బుట్టలా? కాగితపు పిండితో చేసినవా? అనడిగాడు వెంకయ్యగారు,

బుల్లెమ్మకోసం రంగుబలపాలూ, సీమసున్నంముక్కలూ మంచిరాతిపలక చిన్నదీ ఒక సంచీలోపుంచి అందించాడు, చేయిజాపమని శనగపప్పుపుంచాడు చాలా? అనినవ్వాడు,

గౌనుకున్న జోబీలోంచి డబ్బుతీసి వెంకయ్యగారి కందిల చింది బుల్లెమ్మ,

వెంకయ్యగారు లెక్కచూసి సరిపోయింది బుల్లెమ్మా! అన్నాడు,

బుల్లెమ్మకు యెనిమదేళ్లు వెళ్లి తొమ్మిరోయేడు జరుగుతున్నది. ఆడపిల్లలబళ్లో చదువుతూ ఆరోక్లాసులోకి వెళ్ళింది. దవరాకి తమ్ముడికి, కొత్తపలకా బలపం, యివ్వాలనివచ్చింది ఇవాళే తండ్రికనికరించి డబ్బు చేతబెట్టాడు.

బుల్లెమ్మ యింటిదగ్గరబయలు దేరగానే మేనమామరవి, తోడువస్తాపద ఒక్కత్తెవూ వెళ్ళగూడదు అని వెంటవచ్చాడు.

విజయదశమి యింకా నాల్గురోజులున్నది,

ఈబుట్టలు మీరు చూసి వుండరు వెంకయ్యగారూ చెప్పినా అర్థంగాదు వూహించాలి కళ్ళారా చూస్తేనే గాని తెలియదు, అన్నది బుల్లెమ్మ.

ఆఁహాఁ! అలాగా బుల్లెమ్మా! అన్నాడు వెంకయ్య.

## 2

మీ మేనమామ నానెత్తిన పెద్దబుట్ట బోల్గించాడు బుల్లెమ్మా! అనినవ్వుతూ అన్నాడు శరశ్చంద్రుడు.

బుల్లెమ్మకి వయసురాగానే వాళ్ళనాన్న అపద్రోక్లాసు చాల్లే అని పెళ్లిచేసి మొగుడి దగ్గరకితోలేశాడు కట్నం యెలాగో అచ్చుకోవాలి తప్పదు పిల్లమంచి ఒడ్డూపొడుగూ యెరుపూ బావున్నదని కట్నంలాగకుండా చేసుకుంటారా? లేదు పిల్లా బావుండాలి కట్నమూకావాలి పైకిమాత్రం పిల్లనచ్చింది అంటారు నిజంగాచూస్తే నచ్చింది కట్నమే అల్లుడికి కలెక్టరాఫీసులో ఉద్యోగం.

పెళ్లిఅయి అంపకాలు పెడుతున్నప్పుడు తల్లినిజంగానే యేడిచింది,

అయ్యో! దానికిపాలు కాచటమేరాదు వంటేం చేస్తుంది? లేతవేళ్లు కూరతరుగుతూ కోసుకుంటుందేమో స్టౌమీదవంట అసలే రాదు కాలుతుందెమో! అని అంపకాలు పెట్టింది.

బుల్లెమ్మ తల్లికన్న ఓగుప్పెడు పొడుగుయెదిగింది తల్లిని కావలించుకుని ఓదార్చింది యేడవకు నేనింకాలావూపొడుగూ అయితే రవిమామయ్య, బుట్టలో పెళ్లికూతుర్నుంచి మోసుకురా అంటే మొయ్యలేడని నాన్న యిప్పుడేపెళ్లి చేసేశాడు అని నవ్వించింది,

చిత్తూరులో వున్న మొగుడిదగ్గరకి కాపరానికెళ్ళింది బుల్లెమ్మ నాలుగేళ్ళలోయిద్దరు పిల్లలు కలిగారు. మేనమామా తల్లీ వచ్చితీసి కెళ్లారు మళ్లాతెచ్చిదించారు అవిధంగా మేన మామ వస్తూపోతూ వుండేవాడు పెళ్లాడలేదు పత్రికా ఆఫీసులో ప్రూఫ్‌రీడర్‌గా చిత్తూరులోనే వున్నాడు శరశ్చంద్ర కలెక్టరు గారితో కాంప్ వెళ్తే రవి వచ్చి తోడు వుండేవాడు చివరికి శరశ్చంద్ర క్వార్టర్స్‌లోనే వున్నాడు రవి,

కలెక్టర్ బదిలీ అయినాడు రెండు నెలల తరవాత శర త్తునూ బదిలీచేశారు.

శరత్ ఆదరాబాదరా సామాను ప్యాక్‌చేయించి లారీలో కెత్తించాడు.

ఆ పనికిరాని పాతపాత్రసామాను అమ్మేయండి అని రవితోచెప్పాడు విరిగిన యినపకుర్చీ పిల్లలసైకిలూ గుఱ్ఱం బొమ్మా, సొట్టలుపడిన బిందెలు చిల్లులుపడిన సిలవరు గిన్నెలు ఆటువంటివే పడేశారు.

నాపేరు అనసూయ అని యెన్నిసార్లు చెప్పాలిసార్! బుల్లెమ్మ అనేది ముద్దుపేరు యేమైందేం? అన్నది, అంపకాల నాడు తల్లి అన్నమాటలేమో నిజమయాయి శరశ్చంద్రకి

మోడరస్లైఫ్ యిష్టం రకరకాలమెషీన్లుకొంటాడు కాని అన
సూయవేలు కోతపడుతూనేవుంటుంది కోరం వేళ్ళచివరలు
కోరేస్తుంది రోజూయెక్కడో అక్కడకాలి బొబ్బలేస్తేనేవుంటుంది.
అంటీబయాటిక్ బర్నాల్ దగ్గర్లో వుంచుకని రాస్తువుంటుంది
జాన్సన్ బాండ్ వేస్తువుంటు అది మొహం అద్దుకుంటూ వచ్చి
నిలబడింది.

కొయ్యాగొజతం అన్నీ ప్యాక్ చేసి, బజికాయ పెట్టెలో
పెట్టి రైల్వేపార్శెల్ వంపాడు బుట్టల వ్యాపారి నేను స్టేషన్కు
వెళ్లిపార్శెల్ తెచ్చాను ఇంటి అద్దె ఒకనెల బకాయిపడ్డాడట
పిడబ్ల్యుడి వారు నోటీసిచ్చారు ఒకనెల ఆక్వార్టర్సులోనే ఉన్నా
డుట మీ మామయ్య దొడ్లో వామన అరటి గెలవేసిందిట అది
పక్వానికిరాగానే గెలకోసి తీసికెళ్లాలి అన్నాడట మునగచెట్టు
కాడలుమావి అని అన్నీకోసి కట్టకట్టి తీసికెళ్లాడుట ఇంకా బంతి
పూలు ాడిపోయాయిట. మళ్లావస్తా కొయ్యొద్దు అని చెప్పివెళ్లా
డట నేను డబ్బు చెల్లించా బుల్లెమ్మా కాని పక్కింటి వారి
నడిగి అయిదునూర్లు నాపేరు చెప్పితీసుకున్నాడట శరశ్చంద్ర
నాకు బాకీవున్నాడు ఇబ్బందిగా వున్నదంటే యిచ్చాను
ఇప్పుడు చేతులో డబ్బులేదు అనినమ్మించి పట్టుకుపోయాడట
టుబర్న్ యెట్ వన్‌షాట్ ఇచ్చిన వాళ్ళకీ బుట్టపెట్టాడు. వాళ్లు
నమ్మటమేమిటి? అని వకావకనవ్వాడు పెట్టెలోంచి సామాను
తీస్తున్నాడు ఫోన్ మోగింది లేచిపోయాడు అందుకున్నాడు
రిసీవరుంచేసి వచ్చాడు,

ఆఫీస్ వెళ్లాలి అర్జంట్! అని బెడ్రూమ్‌లో దూరి డ్రెస్
చేసుకోసాగాడు గదిలోనించే అరిచాడు.

అవన్నీ యిచ్చేసి స్టీలుగిన్నె పూదొత్తులస్టాండో తీసుకో బుల్లెమ్మా.

భోజనం చేసి వెళ్లరూ? అన్నది విచారంగా చూస్తున్నది కళ్లుతడి అవుతున్నాయి శరత్‌చూస్తాడేమోనని తల అటు తిప్పింది వస్తూ టైసద్దుకుంటూ చూడనేచూశాడు. టేకిటీజీ బుల్లెమ్మా మళ్ళీవచ్చితింటా అని చెంవలురాచి వెళ్ళిపోయాడు శరత్?

ఆపనికి రాని సామానుచూస్తు నేలమీద కూలబడింది.

## 3

బుల్లెమ్మ తండ్రివర్సయ్య రిటైర్డై,నాడు భార్య లలితాంబ జబ్బుపడింది నీరసిస్తున్నది చివరికొడుకూ కోడలూ బరోడా వెళ్లారు వాడు సియెపాసైడాక్టర్ని పెళ్లాడి వెంటతీసి కెళ్ళాడు ఇద్దరూ ప్రైవేట్ సంస్థల్లోనే జాబ్స్ సంపాయించారు.

నర్సయ్య యింటికెదురుగా ఓరూమ్‌లో ఓడాక్టరమ్మ కొత్తగాప్రాక్టీస్ మొదలెట్టింది నర్సయ్య ఆడాక్టరమ్మను యింటికి పిలుచుకొచ్చి, మంచంమీదున్న భార్యను చూపించాడు.

అంతా విన్నది డాక్టరమ్మ బ్లడ్‌టెస్ట్‌చేయించింది అది బ్లీడింగ్ బాబూ! ఆపరేషన్ జరగాలి ట్యూమర్ తీసేయాలి బెంగుళూరులో మంచి అనుభవం గల డాక్టరమ్మవున్నదీ అక్కడికి తీసికెళ్ళి అడ్మిట్‌చేయండి నేను లెటర్ వ్రాసిస్తాను. అన్నాది రేవతిడాక్టరమ్మ ఉత్తరంరాసి, కవర్లోవుంచి అడ్రస్ వ్రాసి అందించింది ఫీజు తీసుకున్నది. అడ్రస్ చదివాడు నర్సయ్య.

ఈడాక్టరమ్మ నామేనగోడలుకూతురేనమ్మ తప్పకుండా తీసికెళ్లా అన్నాడు.

ఇల్లు తాళం పెట్టి వాచ్ మన్ని పెట్టి వెళ్లా రిద్దరూ. తున్నాదిబెంగుళూర్లో పెద్దమేనల్లుడున్నాడు డిపార్ట్మెంటల్ష్టోర్ నడుపు సెక్యూరిటీ ఆఫీసరన్న మాట అంతకు ముందుకొన్నాళ్లు నేవీలో పనిచేసి రిజైన్‌చేశాడు ఈపనిలో చేరాక యిల్లుకొన్ను న్నాడు మేనల్లుడు రమేష్ వాళ్ళింటి కెళ్లారు ఆరోజునే అడ్మిట్ చేశాడు భార్యని ఆపరేషన్ జయప్రదంగా జరిగింది.

వంపేస్తారా? అనడిగాడు నర్సయ్య.

వుండనీ మామయ్యా! ఈమిషతోనన్నా వచ్చావు మా యింటికి ఊరుచూడు అత్తయను రెస్టుతీసుకోనీ ఇంటికెళ్లగానే లేచింది మొదలు పని అందుకుంటుంది. అని ఆపగలిగాడు రమేష్.

సిటీలో చూడాల్సినవి చూస్తుండగా, రాజబాట మీద బావమర్ది రవితారసిల్లాడు నర్సయ్యకి.

బావా! అని యెదురుగావచ్చి పిలిచాడు,

నర్సయ్య నిలబడిపోయాడు మెల్లిగా తేరుకుని బావమర్ది యోగక్షేమం అడిగాడు.

ఈసిటిలో యేం చేస్తున్నావు రవీ? అత్తవారున్నారా? అదేవ్యాపారం చేస్తున్నావా? మరోటేదైనా కనుగొన్నావా? యెట్లావున్నది బాగా లాభసాటిగావున్నాదా? పెట్టుబడి యెంత పెట్టావూ? అని వ్యగ్యంగూడా కలిపి అడిగాడు,

మరోటెందుకూ? అదిలాభసాటిగానే వున్నది, బావా! యెవరింటికొచ్చావూ? నాకు వ్రాయకపోయినావూ? అన్నాడు రవి నవ్వుతూ.

నీవీ సిటీలో వున్నావనీ తెలియదు నీఅడ్రెసూ తెలియదు, ఈమధ్య నీదర్శనమూ లేదు గృహస్తువై బుద్ధిగావున్నావేమో, నీభార్యా నాకు వరసకు చెల్లెలౌతుంది నిన్ను కండక్టుచేస్తున్న దేమో ననుకున్నా స్త్రీచిత్తం పురుషుడి భాగ్యం అన్నారు, నవనవలాడుతున్నావు చక్కగా డ్రెస్ చేసుకున్నావు అన్నాడు నవ్వుతూ.

గృహమూలేదు గృహిణీలేదు గృహస్థూకాలేదు, అన్నాడు రవి నవ్వుతూ.

అయితే బట్టలవ్యాపారమేనన్నమాట గృహస్తుకావటాని క్కూడా బట్టపెట్టలేక పోయావూ అక్కడ మాత్రం ఆనెస్టీయెందుకు? నూరు అబద్దాలాడి ఒకయిల్లు నిలబెట్టమన్నారు,

వ్యాపారం లార్టుస్కేల్ మీద చేయగలిగి నప్పుడే గృహము గృహిణీ అనే బాదరబందీ పెట్టుకోవాలి ఆగృహిణికి ఒకగృహం చూడద్దూ. తిండి బట్టాయివ్వాలి అది సృష్టి మొదలెడితే, వాళ్ళసంగతి చూడాలి ప్రస్తుతం నాక్కావాల్సిందే సంపాయిస్తున్నాను అని కళ్లార్పాడు రవి. అంటే పెద్దబట్టలు కొత్తరకలవి అమ్మాలన్నమాట వ్యాపారమన్న తరవాత తప్పొప్పులూ నీతినియమాలూ పాటించరాదు అమ్మకమే ముఖ్యం చిన్నబట్టా పెద్దబట్టా తేడాలేదు ఇపుడన్నీ వ్యాపార సరళితోనే నడుస్తున్నాయి సినిమా ఒకవ్యాపారం వైద్యరంగం వ్యాపారమే బావా! కళ్లూ, కిడ్నీ, శవాలూ ఎట్సెటిరా జోరుగా

వ్యాపార సరళిలోకి వచ్చేశాయి రాజకీయాలు సరేసరి ఒక్కొక్క లేత్తా బస్తాడు లాభం కళ్లజూస్తాడు మనకో ఘనుడుండేవాడు. వాడు ఓడల వ్యాపారం వందలతో మొదలెట్టి కోట్లల్లోకి పోయి, బోలెడు జాబ్స్ సృష్టించగలిగాడు కుంభకోణాలు జాతీయం చేయమని ప్రజలు నవ్వుతున్నారు నీకు తెలియదేమో. లేక ఇంటరెస్టులేదేమో, సిమెంట్ వ్యాపారం టెలికం. ఛాసెల్ అన్నీ వ్యాపారాలే యిప్పుడు జీవితమే ఒకవ్యాపారం అని నవ్వటం మొదలెట్టాడు రవి.

నర్సయ్య బావమర్ది రవి వీపు మీద చరచటం మొదలెట్టాడు అంతలోనే యిద్దరొచ్చి రవిని పిలుచుకెళ్లారు వాళ్ళ మేకప్, నీతికళ్లజోళ్లూ మాస్తే ఫైటర్స్ లాగాకనిపించారు.

మళ్లా కలుద్దాంబావా! అని వెనక్కుచూస్తుంటే వాళ్లిద్దరూ రవిని లాక్కెళ్తారు. నర్సయ్యటాక్సీ వేపు వెళ్లాడు.

## 4

రమేష్, మాకింకపుద్యాసన చెప్పాలి. ఇల్లు వదిలివచ్చి నెలపైనే అయింది ఇల్లు పిల్లెత్తుకుపోయిందేమో. అని గుడ్డలు తోలుపెట్టెలో సర్దుతున్నాడు నర్సయ్య.

యేమైందింతలోనే మామయ్యా వుంటానన్నావుగాఅత్తయ్య వంట తింటుంటే జిహ్వలేచివచ్చింది కన్నడవంటకాలూ నాయర్‌వంటా. నాభార్యడాక్టరమ్మకుకి గ్‌తో జిహ్వచచ్చిందని న్నాళ్లు. అని నవ్వాడు బూట్లెక్కిస్తున్న రమేష్.

అదంతా విశదీకరించలేను రమేష్ టికెట్లు పట్టాడబ్బిడుగో. అనిపర్స్ తీశాడు నర్సయ్య.

వద్దుచూమయ్యా ప్లేన్లోవెళ్తురుగాని. నాఫ్రెండ్‌కి యెయిర్ పోర్టులో ఉద్యోగం మీవూళ్లోవిమానా శ్రియము న్నది, నేను వెళ్లి ఆరేంజ్ చేస్తా అని వెళ్ళిపోయాడు రమేష్.

భార్యలలితాంబ అడిగింది యెందుకంతతొందర? ఇక్కడే వుండి పోంగా చీరలు మడతలు పెడుతున్నది,

తొందరేమరి రెక్కలుంటే బాగుండిపోను యెగిరిపోదుము నీతమ్ముడు రవి కనిపించాడీవూళ్లో వాల్‌పోస్టర్స్ అంటించే పని సంపాయించాడేమో నేను కరపత్రాలు పంచాలేమో లేదా వాల్ పోస్టర్స్ అంటించాలేమో వీడు బుట్టలవ్యాపారి, వీడికి మాకూ సంబంధంలేదు వీడేమి చేసినా మేము జవాబుదారీగాదు అవటా అని నేను ముందే వార్నింగిస్తే యెవరైనా నామాట విన్నారా నువ్వు రమేష్ పెళ్లానికి ముందేచెప్పేయి అప్పయివ్వవోకు మే మెవరికీబాకీ లేము మాపేరు చెప్పి అడుగుతారు యివ్వవోకు నాతమ్ముడు రవి మాకోసం వస్తాడు వాడు చెప్పేవినమ్మి వాడు విసిరేజాలంలోపడకు నెత్తిన బుట్టపెట్టించుకోకు కొత్తమ ఖాల్ని తెచ్చి నమ్మిస్తాడు చివరికిబుట్ట పెదబుట్టవుంటుంది అని చెప్పేయ్ నిర్మొహమాటంగా.

లలితాంబగబగబా రవికలు, లంగాలు, చీరలు తువా లాలు అన్నీ మడతలు పెట్టి తోలుపెట్టెలో కుక్కిపెట్టిమూత బిగించింది,

యెన్నింటికి బయలుదేరాలి? అన్నది నిలబడి.